1st Happy Work Anniversary Year

షణ్ముఖ

# వెలుగు

RNI : APTEL / 2023 / 89152

ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక

Good for Health — Best for Readers

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 8 ఫిబ్రవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-

# కేబినెట్ విస్తరణ ఇప్పట్లో లేనట్లే



- కేబినెట్ విస్తరణ, రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్‌పై రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు
- మంత్రివర్గంలో ఎవరు ఉండాలో అధిష్ఠానం నిర్ణయిస్తుందన్న ముఖ్యమంత్రి
- రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ కోరలేదు
- సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా తాము పని చేస్తున్నాం
- పీసీసీ కార్యవర్గాన్ని ఒకటి లేదా రెండో రోజుల్లో ప్రకటించే అవకాశం

న్యూఢిల్లీ

పీసీసీ కార్యవర్గం కూర్పుపై తెలంగాణ అగ్రనేతలతో ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సుదీర్ఘ చర్చలు జరుపుతోన్నారు. అందులోభాగంగా రాష్ట్రానికి చెందిన ముఖ్య నేతలతో కేసీ వేణుగోపాల్ విడివిడిగా చర్చలు జరుపుతోన్నారు. ఆ క్రమంలో ఇప్పటికే పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలతో ఆయన భేటీ అయ్యారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డితో కేసీ వేణుగోపాల్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలు వీరిద్దరి మధ్య చర్చకు వచ్చినట్లు - మిగతా3లో



## ట్రంప్‌తో మోదీ మీటింగ్ ఫిక్స్

- "ఫిబ్రవరి 12,13 తేదీల్లో ప్రధాని మోదీ అమెరికాలో పర్యటన
- ట్రంప్ ప్రమాణస్వీకారం అనంతరం మొదటగా కలుసుకోనున్న కొద్ది మంది ప్రపంచ నేతల్లో మోదీ ఒకరు"
- విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వెల్లడి
- భారత ప్రధానమంత్రికి తాను ఆతిథ్యం ఇవ్వనున్నట్టు ట్రంప్ గత నెలలో ప్రకటన



## ఓవరాక్షన్ చేయొద్దు

- హైకోర్టు న్యాయవాదికి హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరిక
- అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని రాజగోపాల్ నగర్‌లో పర్యటించిన రంగనాథ్
- బాధితుల సమస్యలు వింటుండగా జోక్యం చేసుకున్న హైకోర్టు న్యాయవాది ముఖీం
- మీరు ఓవరాక్షన్ చేయవద్దని హైడ్రా కమిషనర్ హెచ్చరిక

హైదరాబాద్

ప్లాట్ల విషయంలో కొనుగోలుదారులను కొందరు భయభ్రాంతులకు గురిచేసే ప్రయత్నం చేస్తున్నట్లుగా ఉందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. రెండు వారాల్లో లోతుగా పరిశీలించి ఇరువర్గాలు చెప్పింది వింటామని, అదే సమయంలో కోర్టు పరిధిలో ఉన్న అంశాలను కూడా పరిగణనలోకి తీసుకుంటామన్నారు. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని రెండు నెలల్లో - మిగతా3లో



## రాతపూర్వకంగా స్పందిస్తాం

- రాహుల్ ఆరోపణలపై ఈసీ
- రాజకీయ పార్టీలు లేవనెత్తిన ప్రశ్నలు, సూచనలను తాము గౌరవిస్తాం
- దేశవ్యాప్తంగా ఒకేలా తాము అనుసరించిన విధానపరమైన అంశాలతో త్వరలోనే లిఖితపూర్వకంగా సమాధానం ఇస్తాం
- ఓటర్ల జాబితాలో ఎన్నో అవకతవకలు జరిగాయని రాహుల్ గాంధీ శుక్రవారంనాడు మీడియా సమావేశంలో ఆరోపణ

## ఇదేనా ప్రజాపాలన?

- సీఎం రేవంత్ రెడ్డికి మూటలు పంపడంపై ఉన్న శ్రద్ధ పాలనపై లేదు
- పేద విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం సరిగా అందడం లేదు
- నాణ్యమైన భోజనం అందించడం లేదు.. పిల్లలను పస్తులు ఉంచుతున్నారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్



హైదరాబాద్

ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం సరిగా అందడం లేదంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ మండిపడ్డారు. నాణ్యమైన భోజనం అందించడం లేదని, పిల్లలను పస్తులు ఉంచుతున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి పై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏకంగా ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలోనే విద్యార్థులు ఆకలితో అలమటిస్తున్నారంటే, ఇక మంత్రుల నియోజక వర్గాల్లో పరిస్థితి ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదని ధ్వజమెత్తారు. ఢిల్లీకి మూటలు పంపడంపై ఉన్న శ్రద్ధ చిన్నపిల్లలకు భోజనం అందించడంలో సీఎంకు లేదంటూ విమర్శించారు. ఇదేనా ప్రజాపాలన అంటూ ఎక్స్ వేదికగా కేటీఆర్ ఎద్దేవా చేశారు. కాగా, మహబూబ్‌నగర్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం - మిగతా3లో

## పాక్ ఉగ్రవాదులను మట్టుబెట్టిన ఇండియన్ ఆర్మీ

- జమ్మూకశ్మీర్‌లో ఏడుగురు పాక్ చొరబాటుదారుల హతం
- కశ్మీర్‌లో భారత భద్రతా బలగాలకు విజయం
- చొరబాట్లకు యత్నించిన పాకిస్థాన్ ఉగ్రవాదులు
- పాక్ ప్రయత్నాన్ని దీటుగా తిప్పికొట్టిన భారత సైన్యం



## ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే ఇలాంటి ఘటనలు

- సీఎం రేవంత్‌పై హరీష్‌రావు ధ్వజం
- గిరిజన గురుకులంలో ఫుడ్ పాయిజన్ జరిగి, విద్యార్థులు ఆస్పత్రి పాలు కావడం ఈ ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట
- ఏడాది కాంగ్రెస్ పాలనలో ఒకటి కాదు రెండు కాదు గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ కేసులు వందల్లో నమోదయ్యాయి
- వందల మంది విద్యార్థులు ఆస్పత్రి పాలు కాగా, పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారని ఆవేదన



హైదరాబాద్

గురుకులాల్లో వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలు బాధాకరమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. మహబూబాబాద్ జిల్లా దామరవంచ గిరిజన గురుకులంలో ఫుడ్ పాయిజన్ జరిగి, విద్యార్థులు ఆస్పత్రి పాలు కావడం ఈ ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట అని చెప్పారు. సామాజిక మాధ్యమం ఎక్స్‌లో రేవంత్ ప్రభుత్వంపై హరీష్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడాది కాంగ్రెస్ - మిగతా3లో

# ఫీజుల పేరుతో తల్లి దండ్రుల రక్తం తాగుతున్న జమ్మికుంట లోటస్ పాండ్ స్కూల్ యాజమాన్యం










షణ్ముఖ వెలుగు జమ్మికుంట ప్రతినిధి ఫిబ్రవరి 07

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో గల లోటస్ పాండ్ అనే ప్రైవేటు విద్యా సంస్థ విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు విద్యార్థి సంఘాలు లోటస్ పాండ్ స్కూల్ యొక్క యాజమాన్యాన్ని అడుగుగా విద్యార్థి సంఘాల నాయకులతో దురుసుగా ప్రవర్తించడంతో పాటు ఇష్టానుసారంగా మాట్లాడుతూ విద్యార్థి సంఘాలపై కేసు పెట్టానని పోలీసులతో విద్యార్థి సంఘాలను బెదిరిస్తూ రాజకీయ వ్యవస్థను స్కూల్ పై తీసుకొచ్చి స్కూల్ యొక్క వ్యవస్థ భ్రష్టు పట్టిస్తున్నారని విద్యార్థి సంఘాల పోరాటం విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల కష్టార్జితం దోపిడీ చేస్తున్నారని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి విద్యార్థి సంఘాలు లోటస్ పాండ్ స్కూల్ ముందు నిరసనకు దిగి ఆందోళన చేపట్టారు లోటస్పాండ్ స్కూల్లో ఆరో తరగతి చదువుతున్న విద్యార్థి వద్ద స్కూల్ యొక్క ఫీజు హాస్టల్ యొక్క ఫీజుకి 35 వేలకి మాట్లాడుకోగా విద్యార్థి యొక్క తల్లిదండ్రుల వద్ద 46 వేల రూపాయలు వసూలు చేయడం పట్ల నిరసిస్తూ ధర్నా చేపట్టారు దీనిపై లోటస్ పాండ్ యాజమాన్యం డయల్ 100 కు చేయగా పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని విద్యార్థి సంఘాల నాయకులను అదుపులోకి తీసుకున్నారు తదనంతరం యాజమాన్యాన్ని పోలీసు స్టేషన్ కు పిలిపించగా యాజమాన్యం విద్యార్థి సంఘాలకు క్షమాపణలు చెప్పారు ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ ఇలా అధిక ఫీజులు వసూలు చేస్తే ఊరుకునేది లేదని మళ్లీ పోరాటాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు ఏదైతే విద్యార్థి తల్లిదండ్రుల వద్ద అధికంగా తీసుకున్న పది వేల రూపాయలు విద్యార్థి తల్లిదండ్రులకు అందజేశారు విద్యార్థి సంఘాల పోరాటం విద్యార్థుల తల్లిదండ్రులకు దక్కుతుందని విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు




## తమిళనాట బీజేపీ ప్లాన్ బీ

- ఎన్నికలకు ఏడాది ముందు నుంచే నయా స్కెచ్..!
- గత ఎన్నికల్లో తమిళనాడులో పాగా వేసేందుకు వేసిన స్కెచ్ పనిచేయక పోవడంతో ఈ సారి నయా స్కెచ్‌తో బీజేపీ ముందుకు వెళుతోందన్న చర్చ
- డిఎంకేని గద్దె దించడమే లక్ష్యంగా.. అయితే నేరుగా లేదంటే ఇండైరెక్ట్‌గా కొట్టేందుకు కమలనాథుల ప్లాన్

# తమిళనాట బీజేపీ ప్లాన్ బీ

తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా ఏడాది సమయం ఉంది.. కానీ అక్కడ అప్పుడే రాజకీయం రసవత్తరంగా మారింది. గత ఎన్నికల్లో తమిళనాడులో పాగా వేసేందుకు వేసిన స్కెచ్ పనిచేయక పోవడంతో ఈ సారి నయా స్కెచ్‌తో బీజేపీ ముందుకు వెళుతోందన్న చర్చ మొదలైంది. డిఎంకేని గద్దె దించడమే లక్ష్యంగా.. అయితే నేరుగా లేదంటే ఇండైరెక్ట్‌గా కొట్టేందుకు కమలనాథులు ప్లాన్ వేసినట్లు తెలుస్తోంది. డీఎంకేని గద్దె దించేందుకు అవసరమైతే ప్లాన్ బీని కూడా బీజేపీ సిద్ధం చేసుకుందన్న టాక్ వినిపిస్తోంది.

తమిళనాడులో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు వేర్వేరుగా జరుగుతుంటాయి. 2021లో అసెంబ్లీ ఎన్నికలు జరగగా రెండున్నర ఏళ్ల తర్వాత గత ఏడాది లోక్‌సభ ఎన్నికలు జరిగాయి. అధికారంలో ఉన్న పార్టీకి ఎంపీ సీట్లు అనుకూలంగా కొన్ని సార్లు, ప్రతిపక్షం కూటమికి అనుకూలంగా పలు సందర్భాల్లో తీర్పునిచ్చిన పరిస్థితి ఉంది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో త్రిముఖ పోరు ఉన్నట్లు కనిపించినా.. అంచనాలను మించి అధికార డీఎంకే స్వీప్ చేసేసింది. గత అసెంబ్లీ ఎన్నికలతో పాటు.. లోక్‌సభ ఎన్నికల్లో తమిళనాట సత్తా చాటాలని బిజెపి చేసిన రెండు ప్రయత్నాలు ఫలించలేదు. అసెంబ్లీ ఎన్నికల్లో అన్నాడీఎంకే, బీజేపీ రెండూ కలిసి పోటీ చేయగా.. రెండు పార్టీలకూ ఈ పొత్తు నష్టమే కలిగించింది. బీజేపీతో పొత్తు కారణంగానే తాము తీవ్రంగా నష్టపోయినట్లు అన్నాడీఎంకే చీఫ్, మాజీ సీఎం పళనిస్వామి బహిరంగ వ్యాఖ్యలు చేశారు.

దీంతో 2024 పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ప్రత్యేక కూటమి ఏర్పాటు చేసి బరిలోకి వెళ్లినా ఫలితం దక్కలేదు. దేశంలో ఎక్కడా లేని విధంగా శతాధిక పార్టీలు ఉన్నాయి తమిళనాట.. ఒక్కో కూటమిలో పదికి పైగా పార్టీలు ఉండడం సర్వసాధారణం. మినిమిమ్ ఐదు పార్టీలు కూడా కలిసి కూటమిగా ఎన్నికల బరిలో తలపడుతుంటాయి. ఎన్నికలన్నాక కూటములు.. కూటమి అన్నాక పార్టీలు ఉండడం సహజం.. అనేక ఈక్వేషన్స్ తో మరిన్ని పార్టీలతో కలిసి వెళ్ళక తప్పదు ఒక్కోసారి.. తమిళనాట ఒక్కసారి కాదు దశాబ్దాలుగా ఇదే జరుగుతోంది. తమిళనాట పార్టీల పేర్లలో ద్రవిడ అన్న పదం సెంటిమెంట్ గా ఉంటుంది. ఒకప్పుడు ద్రవిడ వాదం బలంగా ఉన్న తమిళనాట రాజకీయ పార్టీలు ఇప్పుడు కూడా తమ అవసరాల కోసం ఆ సెంటిమెంట్‌నే కొనసాగిస్తున్నాయి. దశాబ్దాల పాటు కరుణానిధి నేతృత్వంలో నడిచిన డీఎంకే, జయలలిత లీడ్ చేసిన అన్నాడిఎంకే, ఆ తర్వాత ఆ ఇద్దరు లేని ఆ పార్టీలు కూడా పొత్తులతో



కూటమిగా ఏర్పడి ఎన్నికల బరిలోకి దిగిన పరిస్థితి. రాజకీయంగా కాస్త విభిన్నమైన పరిస్థితి ఉన్న తమిళనాడులో గట్టిగా కొట్టాలనేది బిజెపిని చాలా కాలం నుంచి ఊరిస్తోంది. 2014 లో కన్యాకుమారి ఒక్క స్థానంలో గెలిచింది. అయితే 2019లో బోణి కూడా కొట్టలేకపోయింది. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో నాలుగు స్థానాల్లో బిజెపి విజయం సాధించింది. ఆతర్వాత బిజెపి పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టింది. ఐపీఎస్ అధికారి అన్నామలై వి.ఆర్.ఎస్ తీసుకుని పార్టీని లీడ్ చేస్తున్నారు. ద్రవిడ వాదం బూచిగా చూపించి రాజకీయం చేస్తున్నాయి అంటూ ద్రవిడ వాద పార్టీలపై పోరాటం, హిందూత్వ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో అన్నామలై సక్సెస్ అయ్యారన్న డిస్కషన్ జరిగినా సీట్లు మాత్రం రాబట్టలేకపోయింది. దీంతో ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో గట్టిగా కొట్టాలి అనేది బిజెపి ప్లాన్.. ఇటీవలి పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి 10 శాతం, ఎడిఎంకె కు 20 శాతం ఓట్లు వచ్చాయి.. తాజాగా నటుడు విజయ్ స్థాపించిన టీవీకేని కలుపుకుని కూటమిగా ముందుకు వెళ్లాలని బిజెపి భావిస్తోంది. అలాగే వన్నియార్ సామాజిక వర్గం ఓట్లు అధికంగా కలిగిన పీఎంకెతో పాటు మరికొన్ని పార్టీలతో జాతకట్టే ప్రయత్నాలు చేస్తోంది. ఒకవేళ 2021లో బిజెపి %-% అన్నాడీఎంకే అలయన్స్ ఫెయిల్ అవడం ఉదాహరణగా చూస్తే మాత్రం ఈసారి ఆ కలయిక మంచిది కాదన్న అభిప్రాయాలు కూడా ఉన్నాయి. అలాంటప్పుడు బిజెపి ప్లాన్ బి వ్యూహాన్ని అనుసరిస్తున్నట్టు తెలుస్తోంది. డీఎంకేకి వ్యతిరేకంగా ఒక బలమైన కూటమిని ఏర్పాటు చేసి తద్వారా అధికారంలోకి ఆ కూటమిని తీసుకురావాలనేది ఆలోచన.. అయితే ఆ కూటమిలో బిజెపి ఉండదు. డీఎంకే, అన్నాడీఎంకే కూటములకు దూరంగా ఉండే పార్టీలతో జతకట్టి బీజేపీ బరిలో నిలిచి.. నటుడు విజయ్ టీవీకే పార్టీతో పాటు అన్నాడిఎంకేలో మూడుగా విడిపోయిన పళనిస్వామి, పన్నీరు సెల్వం, శశికళ అందరిని ఏకతాటిపైకి తెచ్చి బలమైన సామాజిక వర్గం ఓట్లు అధికంగా కలిగిన పార్టీలకు కూటముగా ఏర్పాటు చేసి డీఎంకే అధికారంలోకి రాకుండా చూడొచ్చన్న ఆలోచనలో కూడా బీజేపీ ఉన్నట్లు తెలుస్తోంది.

తద్వారా బిజెపి నేరుగా అధికారంలోకి రాకపోయినా ఆ తర్వాత వచ్చే 2029 పార్లమెంట్ ఎన్నికల్లో అన్నాడీఎంకే కూటమి అధికారంలో ఉంటే తమకు కలిసి వస్తుందన్న లోతైన వ్యూహంలో బీజేపీ ఉన్నట్టు ఆ రాష్ట్ర రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. కాంగ్రెస్ కూటమితో కలిసి దశాబ్దాలుగా రాజకీయం చేస్తున్న డిఎంకే.. బిజెపికి ఎప్పుడూ వ్యతిరేకంగానే ఉంటుంది. గతంలో కూడా జయలలిత బిజెపికి బీ టీం అన్నట్లుగా వ్యవహరించారు. జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో డిఎంకే కాకుండా అన్నాడీఎంకే తమిళనాడులో అధికారంలోకి వస్తే పరోక్షంగా అది తమకు కలిసి వచ్చే అంశంగానే బిజెపి భావిస్తూ వ్యూహంతో ముందుకు వెళుతున్నట్టు తాజా పరిణామాలు చెబుతున్నాయి.

# రాతపూర్వకంగా స్పందిస్తాం

**న్యూఢిల్లీ:** మహారాష్ట్రలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితాలో పెద్ద ఎత్తున అవకతవకలు చోటుచేసుకున్నాయంటూ లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలపై కేంద్ర ఎన్నికల సంఘం వెంటనే స్పందించింది. రాజకీయ పార్టీలు లేవనెత్తిన ప్రశ్నలు, సూచనలను తాము గౌరవిస్తామని, దేశవ్యాప్తంగా ఒకేలా తామూ అనుసరించిన విధానపరమైన అంశాలతో త్వరలోనే లిఖితపూర్వకంగా సమాధానం ఇస్తామని తెలిపింది.

**రాహుల్ ఏమన్నారు?**

మహారాష్ట్ర ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల జాబితాలో ఎన్నో అవకతవకలు జరిగాయని రాహుల్ గాంధీ శుక్రవారంనాడు మీడియా సమావేశంలో ఆరోపించారు. శివసేన (యూబీటీ) నేత సంజయ్ రౌత్, ఎన్‌సీపీ-ఎస్‌సీపీ ఎంపీ సుప్రియా సూలే సైతం ఈ సమావేశంలో పాల్గొన్నారు. రాహుల్ మాట్లాడుతూ, విపక్ష పార్టీలన్నీ కలిసి మహారాష్ట్ర ఎన్నికల్లో పోరాడాయని, ఈ ఎన్నికలకు సంబంధించి కొంత సమాచారం మీడియా దృష్టికి తెస్తున్నామని అన్నారు. ఓటర్లు, ఓటర్ల జాబితాను తాము



సమగ్రమంగా అధ్యయనం చేశాయమని, పలు అవకతకవలు జరిగినట్టు కనుగొన్నామని చెప్పారు. లోక్‌సభ ఎన్నికలు జరిగిన ఐదు నెలలకు శాసనసభ ఎన్నికలు జరిగాయని, ఈ 5 నెలల్లో మహారాష్ట్రలో 39 లక్షల మంది ఓటర్లు కొత్తగా నమోదయ్యారన్నారు. 2019 విధానసభ ఎన్నికల తర్వాత నుంచి 2024 లోక్‌సభ ఎన్నికల వరకు 32 లక్షల మంది ఓటర్లు కొత్తగా నమోదుకాగా, కేవలం ఐదు నెలల్లో 39 లక్షల మంది ఓటర్లు నమోదు కావడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రంలోని మొత్తం ఓటర్ల జనాభా కంటే మహారాష్ట్రలో ఎక్కువ ఓటర్లు ఎలా వచ్చారని ప్రశ్నించారు. మహారాష్ట్రలో అకస్మాత్తుగా కొత్త ఓటర్లను సృష్టించారని ఆరోపించారు. తాము పదేపదే ఈసీకి విజ్ఞప్తులు చేసినా పట్టింకోలేదన్నారు.

మహారాష్ట్రలో జరిగిన అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల జాబితాలు తమకు ఇవ్వాలని ఈసీని కోరినట్టు రాహుల్ చెప్పారు. తద్వారా కొత్తగా చేసిన ఓటర్లు ఎవరనేది కచ్చితంగా అర్ధమవుతుందన్నారు. ఎంత మందిన ఒక బూత్ నుంచి మరో బూత్‌కు ఎందుకు బదిలీ చేశారో, ఎంతమది ఓటర్లను తొలగించారనే తెలుస్తుందని చెప్పారు. ముఖ్యంగా దళిత, గిరిజన, మైనారిటీ వర్గాలకు చెందిన చాలా మంది ఓటర్లను జాబితా నుంచి తొలగించడం, వేరే బూత్‌లకు బదిలీ చేయడం చేశారని రాహుల్ ఆరోపించారు. తాము పదేపదే దీనిపై ఈసీకి విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదన్నారు. ఏదో తప్పిదం జరగడమే ఈసీ స్పందించకపోవడానికి ఏకైక కారణమని ఆరోపించారు. తాను ఎలాంటి ఆరోపణలు చేయడం లేదని, స్పష్టంగా గణాంకాలు మీడియా ముందుంచుతున్నానని అన్నారు.

# ఢిల్లీ ఎన్నికల ఫలితాలకు ముందు హైడ్రామా

ఫలితాలు కూడా రాబోతున్నాయ్! ఈ చిన్న గ్యాప్‌లోనూ ఢిల్లీ దద్దరిల్లుతోంది. ఒకరిపై మరొకరు విమర్శలతో విరుచుకుపడుతున్నారు. తీవ్ర ఆరోపణలకూ దిగుతున్నారు. ఇక తాజాగా ఢిల్లీలో నడుస్తున్న హైడ్రామా ఫలితాలపై ఇంకాస్త ఆసక్తిని పెంచాయి. ఢిల్లీ ఎన్నికల ఫలితాలకు ముందు శుక్రవారం హైడ్రామా కొనసాగుతోంది. తమ ఎమ్మెల్యే అభ్యర్థులను బీజేపీ కొనుగోలు చేసేందుకు ప్రయత్నించిందనే ఆప్ ఆరోపణలు కాకరేపాయి. 16 మంది ఆప్ అభ్యర్థులను కొనుగోలు చేసేందుకు.. బీజేపీ ఆఫర్ చేసిందని.. ఆప్ కన్వీనర్, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ తోపాటు పలువురు నేతలు ఆరోపించారు. దాంతో.. నిగ్గుదేల్చాలని బీజేపీ డిమాండ్ చేయడం మరింత హీట్ పెంచింది. భారతీయ జనతా పార్టీ పై మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ చేసిన ఆరోపణలపై లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా ఏసీబీ దర్యాప్తునకు ఆదేశించారు..

**అసలేం జరిగిందంటే..**

అరవింద్ కేజ్రీవాల్ తోపాటు పలువురు నేతలు.. గురువారం మాట్లాడుతూ.. తమ అభ్యర్థులను బీజేపీ కొనేందుకు యత్నించినట్టు ఆరోపణలు గుప్పించారు. ఆపరేషన్ లోటస్ ప్రారంభించారంటూ విమర్శించారు. ఇప్పటిదాకా 16 మందికిపైగా ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థులకు బీజేపీ నుంచి ఫోన్ కాల్స్ వెళ్లినట్లు లెక్కతో సహా చెబుతున్నారు ఎంపీ సంజయ్ సింగ్. ఒక్కొక్కరికి 15 కోట్లు ఆఫర్ చేస్తున్నట్లు బీజేపీపై మండిపడ్డారు. బీజేపీ ఫిర్యాదుతో ఆప్ బేరసారాల ఆరోపణలపై ఏసీబీ దర్యాప్తునకు ఆదేశించారు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనా.. ఆ వెంటనే.. ఏసీబీ అధికారుల బృందం కేజ్రీవాల్ ఇంటికి వెళ్లింది. అంతకు ముందే ఆప్ అభ్యర్థులు అంతా అక్కడకు చేరుకోగా ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి.





దర్యాప్తునకు హాజరుకావాలని ఏసీబీ బృందం నోటీసులు సైతం ఇచ్చింది. ఇక.. కేజ్రీవాల్ ఇంట్లో ఏసీబీ దర్యాప్తుపై ఆప్ న్యాయవాదులు ఆందోళనకు దిగారు. ఏసీబీ అధికారుల తీరుపై తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు కేజ్రీవాల్ తరపు న్యాయవాది రిషికేష్‌కుమార్. ఏ రూల్ ప్రకారం కేజ్రీవాల్ ఇంటికి ఏసీబీ అధికారులు వచ్చారని ప్రశ్నించారు. కేజ్రీవాల్ ఇంట్లోకి ఏసీబీ రావడం చట్టవిరుద్ధం అన్నారు. దర్యాప్తు సంస్థలను కొందరు కామెడీగా మార్చేస్తున్నారని ఆరోపించారు కేజ్రీవాల్ తరపు న్యాయవాది రిషికేష్‌కుమార్. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ డ్రామా చేస్తున్నారని ఆరోపించారు ఆమ్‌ఆద్మీ ఎంపీ సంజయ్‌సింగ్. ఇప్పటివరకు 16 మందికి పైగా ఆప్ అభ్యర్థులకు బీజేపీ నుంచి ఫోన్లు వచ్చాయన్నారు. బీజేపీ కొనుగోలు వ్యవహారంపై ఏసీబీ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు సంజయ్‌సింగ్.కాగా.. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు శనివారం వెలువడనున్నాయి.. ఫలితాలకు కొన్ని గంటల ముందు.. రాజకీయం మరింత హీటెక్కింది..

## ట్రంప్‌తో మోదీ మీటింగ్ ఫిక్స్



**న్యూఢిల్లీ:** ప్రధాన నరేంద్ర మోదీ అమెరికా పర్యటన తేదీలు ఖరారు అయ్యారు. ఫిబ్రవరి 12-13 తేదీల్లో మోదీ అమెరికాలో పర్యటిస్తారని విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ శుక్రవారంనాడు తెలిపారు. తన పర్యటనలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను మోదీ కలుసుకుంటారు. "ఫిబ్రవరి 12,13 తేదీల్లో ప్రధాని మోదీ అమెరికాలో అధికారిక పర్యటిస్తారు. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణస్వీకరాం చేపట్టిన తర్వాత మోదీ జరుపుతున్న తొలి పర్యటన ఇది. ట్రంప్ ప్రమాణస్వీకారం అనంతరం మొదటగా కలుసుకోనున్న కొద్ది మంది ప్రపంచ నేతల్లో మోదీ ఒకరు" అని మిడియా సమావేశంలో మిస్రీ తెలిపారు. అమెరికా అధ్యక్షుడిని వచ్చేవారంలో కలుసుకునేందుకు మోదీని ఆహ్వానించినట్టు వైట్‌హౌస్ ప్రతినిధి ఒకరు ఇటీల ప్రకటించిన క్రమంలో మోదీ పర్యటన తేదీలు ఖరారయ్యారు. భారత ప్రధానమంత్రికి తాను ఆతిథ్యం ఇవ్వనున్నట్టు ట్రంప్ గత నెలలో ప్రకటించారు. "చాలాకాలం తర్వాత ఈరోజు ఉదయం ఫోనులో మాట్లాడాను. బహుశా ఫిబ్రవరిలో ఆయనకు శ్వేతసౌధానికి వచ్చే అవకాశం ఉంది" అని ట్రంప్ తెలిపారు. గత జనవరి 27న ట్రంప్‌తో మోదీ ఫోనులో సంభాషించారు. అంతర్జాతీయ శాంతి, భర్త, టెక్నాలకీ-ట్రేడ్-డిఫెన్స్ రంగాల్లో అడ్వాన్స్‌డ్ కోఆపరేషన్‌కు తీసుకోవాల్సిన చర్యలపై ఉభయులూ చర్చించారు. అమెరికాతో వాణిజ్య సంబంధాలు పెంచుకోవడంతో పాటు దేశంలోని స్కిల్డ్ వర్కర్లకు వీసాల మంజూరును సులభతరం చేయాలని ప్రధానంగా ఈ పర్యటనలో ట్రంప్ దృష్టికి మోదీ తీసుకువచ్చే అవకాశాలున్నాయి.

## పాక్ ఉగ్రవాదులను మట్టుబెట్టిన ఇండియన్ ఆర్మీ



**ఢిల్లీ:** జమ్మూకాశ్మీర్‌లో శుక్రవారం సుమారు 12 మంది పాక్ ఉగ్రవాదులు హతమయ్యారు. కృష్ణా ఘాటీ సెక్టార్ వద్ద ఏడుగురు పాక్ ఉగ్రవాదులను భద్రతా దళాలు మట్టుబెట్టాయి. భారత సైనిక శిబిరంపై ఉగ్రవాదులు ఆకస్మిక దాడికి పాల్పడ్డారు. దాడి చేసి కృష్ణా ఘాటీ సెక్టార్‌లోకి ప్రవేశించేందుకు యత్నించారు. అయితే వారి చొరబాటు ప్రయత్నాలను భారత సైన్యం సమర్థవంతంగా తిప్పికొట్టింది. ఆకస్మిక దాడి చేసిన పాక్ ఉగ్రవాదులపైకి ఎదురుకాల్పులు జరిపారు. ఈ దాడుల్లో ఏడుగురు ఉగ్రవాదులు మృతిచెందారు. మరోవైపు జమ్మూకాశ్మీర్ పూంచ్ జిల్లాలోని బత్తల్ సెక్టార్‌లో ల్యాండ్‌మైన్ పేలి ఐదుగురు పాక్ ఉగ్రవాదులు మరణించారు. పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ నుంచి భారత వైపునకు ఉగ్రవాదులు కంచె దాడుతున్న సమయంలో మందుపాతర పేలింది. ఓ ఉగ్రవాది ల్యాండ్‌మైన్ మీద కాలివేయడంతో ఈ సంఘటన జరిగిందని అధికారిక వర్గాలు తెలిపాయి. ఉగ్రవాదుల వద్ద ఐఈడీ కూడా ఉందని ల్యాండ్‌మైన్‌తోపాటు ఐఈడీ కూడా పేలిపోయినట్లు వెల్లడించారు. భారత్?లోకి ఉగ్రవాదులు ప్రవేశించకుండా ఇండియన్ ఆర్మీ.. లైన్ ఆఫ్ కంట్రోల్ వద్ద వివిధ ప్రాంతాల్లో ల్యాండ్ మైన్లు ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలోనే అక్రమంగా ప్రవేశిస్తున్న ఉగ్రవాదులు మృతిచెందినట్లు ఆర్మీ అధికారులు తెలిపారు. ఫిబ్రవరి 5వ తేదీని పాక్ కశ్మీర్ సంఘీభావ దినంగా పాటిస్తోంది. ఈ సందర్భంగా భారత్ లో చొరబడేందుకు పాక్ ఉగ్రవాదులు ప్రయత్నించారు. జమ్మూకశ్మీర్ లోని పూంచ్ సెక్టార్ లో కృష్ణా ఘాటి వద్ద టెర్రరిస్టుల చొరబాటు యత్నాన్ని భారత జవాన్లు భగ్నం చేశారు. ఉగ్రవాదులు చొరబడేందుకు వీలుగా భారత సైన్యం దృష్టి మరల్చేందుకు పాక్ బోర్డర్ యాక్షన్ టీమ్ (బీఏటీ) కాల్పులకు తెగబడింది. ఓ భారత సైనిక పోస్టుపై కాల్పులు జరిపింది. ఈ కాల్పులను భారత సైన్యం దీటుగా తిప్పికొట్టింది. ఈ ఘటనలోనే ఏడుగురు పాకిస్థానీలు హతమయ్యారు. మృతుల్లో పలువురు అల్ బదర్ ఉగ్రవాద గ్రూపుకు చెందిన వారు ఉన్నట్టు భావిస్తున్నారు.

## అమెరికా బహిష్కరణ జాబితాలో 487 మంది భారతీయులు: విదేశాంగ శాఖ

**అక్రమ వలసదారులపై అమెరికా కఠిన వైఖరి**

**104 మంది భారతీయులను వెనక్కి పంపిన అగ్రరాజ్యం**

**సంకెళ్లతో వెనక్కి పంపించడంపై భారత్ ఆందోళన తెలియజేశామన్న విదేశాంగ శాఖ**

అమెరికా బహిష్కరణకు గురైన వారి తుది జాబితాలో 487 మంది భారతీయులు ఉన్నారని భారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. అక్రమ వలసదారుల తరలింపులో భాగంగా ఇదివరకే 104 మంది భారతీయులను అమెరికా వెనక్కి పంపింది. ఈ నేపథ్యంలో అమెరికా బహిష్కరణ తుది జాబితాలో ఎంతమంది ఉన్నారనే విషయాన్ని విదేశాంగ శాఖ వెల్లడించింది. అదే సమయంలో, భారతీయులను సంకెళ్లతో తరలించిన అంశంపై కూడా విదేశాంగ శాఖ స్పందించింది. ఈ విషయమై అమెరికా వద్ద తమ ఆందోళనను తెలియజేశామని విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అమెరికాతో సంప్రదింపులు జరుపుతున్నామని ఆయన తెలిపారు.

## ఎంసీసీ ఉల్లంఘనపై 1,100 కేసులు, 35,000 మంది అరెస్టు

**న్యూఢిల్లీ:** అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిన వారిపై భారీగా కేసులు నమోదయ్యాయి. పెద్ద సంఖ్యలో అరెస్టులు చోటుచేసుకున్నాయి. ఎంసీసీ ఉల్లంఘనల కింద 1,100 కేసులు నమోదు కాగా, 35,000 మందిని అరెస్టు చేసినట్టు శుక్రవారంనాడు ఒక అధికార ప్రకటన వెల్లడించింది. జనవరి 7వ తేదీన ఎంసీసీ అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఫిబ్రవరి 6వ తేదీ వరకూ ఈ కేసుల నమోదు, అరెస్టుల పర్వం చోటుచేసుకుంది. ఢిల్లీ పోలీసులు విడుదల చేసిన సమాచారం ప్రకారం, వివిధ నిబంధనల కింద ముందస్తు చర్యలు, ఇతర కార్యకలాపాల్లో భాగంగా 35,516 మందిని అదుపులోకి తీసుకున్నారు. అక్రమ ఆయుధాల నిరోధక చట్టం కింద 499 మందిని అరెస్టు చేసి, 477 అక్రమ మారణాయుధాలు, 538 కార్ట్రిడ్జ్‌లు స్వాధీనం చేసుకున్నారు. 1,15,103 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకుని 1,426 మందిని అరెస్టు చేశారు. రూ.77.9 కోట్లు విలువచేసే 206.712 కిలోల మాదక ద్రవ్యాలు, 1.200 నిషేధిత ఇంజక్షన్లు స్వాధీనం చేసుకుని 179 మందిని అరెస్టు చేశారు. రూ.11.70 కోట్ల నగదు, 37.39 కిలోల వెండిని ఏజెన్సీలు స్వాధీనం చేసుకున్నాయి.

# కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**షణ్ముఖ వెలుగు శేరిలింగంపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 07:** శేరిలింగంపల్లి నియోజక వర్గం లోని వివిధ డివిజన్ల పరిధిలోని పలువురికి కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ పథకం ద్వారా మంజూరైన 50 మంది లబ్ధిదారులకు 50,05,800 యాభై లక్షల ఐదు వేల ఎనిమిది వందల రూపాయల ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు వివేకానంద నగర్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి చెక్కుల రూపేణ శుక్రవారం పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మీ షాది ముబారక్ చెక్కులు అందజేయడం చాలా సంతోషకరమైన విషయమని వారు తెలియజేశారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని, పేదింటి ఆడ బిడ్డకు పెద్ద అన్న లాగా నిలుస్తారు అని ఎమ్మెల్యే గాంధీ కొనియాడారు. నిరుపేదల అడా బిడ్డల పెళ్లికి దేశంలో ఎక్కడా లేని విధంగా మానవతా దృక్పథంతో కల్యాణ లక్ష్మీ షాది ముబారక్ పథకం ప్రవేశపెట్టడం జరిగినది అని ,అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, పేదింటి



వారి ఇండ్ల లో సంతోషంతో ఆడ పిల్లల పెండ్లి జరగాలని సదుద్దేశంతో కల్యాణ లక్ష్మీ షాది ముబారక్ పథకం ఎంతగానో ఉపయోగపడుతుంది అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, బ్రిక్ శ్రీనివాస్, పోతుల రాజేందర్, మారేళ్ల శ్రీనివాస్, పురెందర్ రెడ్డి, కావూరి అనిల్, ఎల్లం నాయుడు , పోశెట్టి గౌడ్ శ్రీనివాస్ రెడ్డి, శ్రావణి రెడ్డి లబ్ధిదారులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమ

# మే టియూడబ్ల్యూ జె (ఐ.జె.యూ) లక్ష్యం

**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి ఫిబ్రవరి 07:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని కోణార్క్ గార్డెన్ లో శు క్రవారం సాయంత్రం టియూడబ్ల్యూజె ( ఐజెయూ అనుబంధం) జర్నలిస్టుల సమావేశంలో జర్నలిస్టులకు అండగా ఉంటూ వారి సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం టీయూడబ్ల్యూజె ( ఐజెయూ అనుబంధం) పని చేస్తోందని సీనియర్ జర్నలిస్ట్, ఐజెయూ కోరుట్ల ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులు బీవీ రంగారావు, ఐ.జె.యూ కోరుట్ల ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు సకినవీటి సత్యారావు లు అన్నారు. అనంతరం ఐజేయు జిల్లా సంయుక్త కార్యదర్శి అల్లె రాము ఇటీవల కోరుట్ల కోర్టు బార్ అసోసియేషన్ లో సభ్యత్వం తీసుకుని ప్రాక్టీసు ప్రారంభించిన సందర్భంగా అల్లె రాము ను శాలువాతో సన్మానించారు. ఐజెయూ లో నూతనంగా చేరిన సియాసత్ సీనియర్ రిపోర్టర్ సలీమ్ ఫారుఖీ కు నూతన సభ్యత్వం రసీదు అందజేశారు. మహారాష్ట్ర లో అవార్డు పొందిన సలీమ్ ఫారుఖీని శాలువాతో సన్మానించిన అనంతరం వారు మాట్లాడుతూ జర్నలిస్టులకు



ఎల్లవేళలా అండగా ఉంటామని, జర్నలిస్టు లకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు మహ్మద్ ముబీన్ మిట్టపల్లి వెంకటరమణ కొండ్లెపు అర్జున్, వనతడుపుల నాగరాజు, కట్టెకోల సురేష్, కోడూరి ప్రేమ్ , బాలె అజయ్, బాలె మహేష్, మహ్మద్ అలీ, కోయల్కర్ ప్రవీణ్, అరిసెల్ల మనోహర్, సంగ మహేష్, కంచి రమేష్, మహ్మద్ మాజ్, రాచర్ల సుమన్,మహ్మద్ ఖైజర్ తదితరులు పాల్గొన్నారు

## బీజేపీ పాలనలో విధ్వంసానికి గురవుతున్న విద్యారంగం

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.ఆది

**షణ్ముఖ వెలుగు పెబ్బేరు మండల ప్రతినిధి ఫిబ్రవరి 07:** బిజెపి పాలనలో మరింత విధ్వంసానికి విద్యారంగం గురవుతుందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.ఆది అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ పెబ్బేరు మండల మహా




సభను మండల కేంద్రంలోని స్వర్ణ భారతి కళాశాలలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు ..ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.ఆది హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్స్ విడుదల చేయాలని విద్యారంగంపై ప్రభుత్వం శ్రద్ధ పెట్టాలని అన్నారు. విద్యా కమిషన్ ప్రైవేటు, కార్పోరేట్ విద్యా సంస్థల్లో ఫీజులను పెంచాలని చేసిన నిర్ణయం పునారాలోచన చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం విద్యా అభివృద్ధికి రానున్న రాష్ట్ర బడ్జెట్ లో మరిన్ని నిధులు కేటాయించి, సమస్యలు పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశం,రాష్ట్రంలో అనేక సవాళ్లు విద్యారంగం ఎదుర్కొంటుందని తెలిపారు. కేంద్రం ఉన్నత విద్యలో తీసుకుని రావాలని అనుకుంటున్న యుజిసి మార్గదర్శకాలు తక్షణమే ఉపసంహరణ చేయాలని ఇప్పటికే కేంద్ర బడ్జెట్లో తక్కువ నిధులు కేటాయించి విద్య ప్రైవేటీకరణ,కార్పొరేటీకరణ కోసం బాటలు వేసిందని బిజెపి పాలనలో మరింత విధ్వంసానికి విద్యారంగం గురవుతుందని బిజెపి విద్యా వ్యతిరేక సంస్కరణలపై విద్యార్థులు ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు లక్ష్మణ్, ఎస్ఎఫ్ఐ నాయకులు మహేష్,కేశ వర్ధన్,జ్యోతి, నవ్య,స్పందన,శైలజ, తదితరులు పాల్గొన్నారు.

## సమయ పాలన పాటించని ఇసుక లారీలు ప్రజలు రోడ్లపైకి రాలేని పరిస్థితి

గతంలో నిర్వహించిన ట్రాఫిక్ నియంత్రణ వాలంటరీ యువత ఎక్కడ

**షణ్ముఖ వెలుగు మహాదేవ్ పూర్ మండల ప్రతినిధి ఫిబ్రవరి 07:** మహదేవ్ పూర్ మండల కేంద్రంలో నడుస్తున్న ఇసుక లారీలను చూస్తుంటే యముడిని చూస్తున్నట్టు ఉందని టిఎంహెచ్ పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అమీన్ అన్నారు. ఇసుక లారీలు నో ఎంట్రీ సమయంలో రహదారుల పై రావడం వల్ల విద్యార్థులు స్కూల్ లకు ఉద్యోగస్తులు విధులకు వెళ్లాలంటే చాలా ఇబ్బందికరంగా ఉందని ప్రజలు తమ ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకొని బయటికి వెళ్ళాల్సిన పరిస్థితి నెలకొందని నిత్యం ఎక్కడో ఒక చోట ఏదో ఒక ప్రమాదం జరుగుతుందని ఇలా జరగకుండా సంబంధించిన అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. గతంలో టిఎస్ ఎండిసి




ఆధ్వర్యంలో పోలీసు అధికారుల పర్యవేక్షణ లో మహదేవ్ పూర్ గ్రామ యువకులు విధులు నిర్వహిస్తూ ప్రమాదాలు జరగకుండా నియంత్రణ చర్యలు చేపట్టేవారని గతం లో మాదిరిగానే గ్రామం లోని యువకులను విధుల్లో పెట్టి టిఎస్ఎండిసి శాఖ ఆద్వర్యం లో ఇసుక లారీ ల వల్ల జరిగే ప్రమాదాలు జరగకుండా సంబంధించిన అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. ఇందులో మండల అధ్యక్షులు ముజాహిద్ ఖాన్ మండల ఉపాధ్యక్షులు అహ్మద్ ఖాన్,కార్యదర్శి, కోశాధికారి ఖమర్ పాషా పాల్గొన్నారు.

## నాగార్జున డైరీలో సిబ్బందికి వైద్య పరీక్షలు





**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి ఫిబ్రవరి 07:** హుజురాబాద్ లోని నాగార్జున డైరీలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు నాగార్జున డైరీ ఆధ్వర్యంలో శు క్రవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. డైరీ లోని అన్ని విభాగాల సిబ్బందికి ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ ప్రసాద్ రావు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అలాగే వైద్య పరీక్షలు నిర్వహించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా నాగార్జున డైరీ డైరెక్టర్ పుల్లూరి గణేష్ రావు మాట్లాడుతూ డైరీలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది కూడా తమ కుటుంబ సభ్యులుగా భావించి వారి యోగ క్షేమాలు చూసుకునే బాధ్యత కూడా మాపై ఉంటుందన్నారు. సిబ్బందికి ప్రతి సంవత్సరం ఇలాగే వైద్య పరీక్షలు నిర్వహిస్తామని అన్నారు. తమ డైరీలో పనిచేసే ఉద్యోగులకు వైద్య పరీక్షలు నిర్వహించిన ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగార్జున డైరీ డైరెక్టర్ సతీమణి శృతి, ఎజిఎం ఆకునూరి సుధాకర్, ప్లాంట్ మేనేజర్ మాటూరు శ్రీనివాస్, మెయింటెనెన్స్ మేనేజర్ సంతోష్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాదకరం గా మారిన మురుగు కాలువ నిర్మాణం

పూర్తి చేయక వదిలేసిన కాంట్రాక్టర్

**షణ్ముఖ వెలుగు జమ్మికుంట ప్రతినిధి ఫిబ్రవరి 07:** హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట పట్టణంలో రిలయన్స్ పెట్రోల్ పంపు ఎదురుగా మెయిన్ రోడ్డు కు ఆనుకొని



ఉన్న డ్రైనేజీ కాలువను కాంట్రాక్టర్ అసంపూర్తిగా మధ్యలో ఆపివేసిన కారణంగా ప్రమాదాలకు నెలవు గా మారింది. 2021లో ఉప ఎన్నికల్లో ఆపేసిన కాలువ నిర్మాణం ఇప్పటికీ పూర్తి కానందున వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు గతంలో ఒక కారు ,ఆటో ఇందులో పడిపోగా ఇప్పటికి దాని పూర్తి నిర్మాణం 15 మీటర్ల వరకు చేయలేక పోతున్నారు పలు మార్లు పాలక వర్గానికి, అధికారులకు సమస్య విన్నవించినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారిస్తున్నారు. దీనిపై కలెక్టర్ స్పందించి వెంటనే పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఈ నెల 28 వ తేదీ వరకు ఆదర్శ పాఠశాల దరఖాస్తు గడువు

ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ తూర్పుంటి నరేష్ కుమార్





**షణ్ముఖ వెలుగు పెబ్బేరు మండల ప్రతినిధి ఫిబ్రవరి 07:** పెబ్బేరు ఆదర్శ పాఠశాలలోని 2025-26 విద్యా సంవత్సరానికి ప్రవేశాలకు ఆసక్తి గల విద్యార్థులు ఈనెల 28 వరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని పెబ్బేరు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ తూర్పుంటి నరేష్ కుమార్ తెలిపారు. 6 వ తరగతిలో 100 సీట్లతో పాటు 7,8,9,10 తరగతుల్లో ఖాళీ ఉన్న సీట్లు భర్తీ చేయనున్నట్లు తెలిపారు.దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఏప్రిల్ 13 న ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు

## అసెంబ్లీ కి రాని కేసిఆర్ కు

# శాసన సభ్యునిగా ఉండే అర్హత లేదు

**షణ్ముఖ వెలుగు వీణ వంక మండల ప్రతినిధి ఫిబ్రవరి 07:** తెలంగాణ రాష్ట్రంలో 2023 డిసెంబర్ 9 వ తేదీన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి టిఆర్ఎస్ పార్టీ అధినేత ఎమ్మెల్యే కల్వకుంట్ల చంద్రశేఖర రావు శాసనసభకు రావడంలేదని ఆయన శాసన సభ్యత్వాన్ని స్పీకర్ రద్దు చేయాలని మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్ అన్నారు. పది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసి ప్రజా సమస్యల పట్ల ప్రతిపక్ష హెూదాలో అసెంబ్లీలో మాట్లాడవలసిన ప్రతిపక్ష నేత కెసిఅర్ శాసన సభలో తెలంగాణ రాష్ట్ర ప్రజల సమస్యల పరిష్కారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సలహాలు సూచనలు చేయవలసిన కెసిఆర్ సభకు రాకుండా ఫామ్ హౌస్ కే పరిమితమైన ఆయన కు శాసనసభ్యునిగా ఉండే అర్హత లేదని తక్షణమే వారి శాసన సభ్యత్వాన్ని రద్దు చేయాలని ఎండి సాహెబ్ హుస్సేన్ ఒక ప్రకటనలో కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల మన్నలను పొందుతుంటే అది చూసి ఓర్వలేని కెసిఆర్ కాళేశ్వరం పేరట కమిషన్లు దండు కొని గత



ప్రభుత్వం ఏ పథకం ప్రవేశపెట్టిన అందులో కేసీఆర్ కి వాటాలు ఉన్నాయని అసెంబ్లీకి వస్తే అవి ఎక్కడ బయటపడతాయని దిగులుతో అసెంబ్లీకి రావడం లేదని తక్షణమే తెలంగాణ రాష్ట్ర స్పీకర్ వారి సభ్యత్వాన్ని రద్దు పరచాలని కోరారు . ఈ కార్యక్రమం కర్ర తిరుపతి రెడ్డి జున్నుతుల మధుకర్ రెడ్డి, ఈదునూరి పైడి కుమార్, రాచపల్లి సంపత్ తదితరులు పాల్గొన్నారు

## ఇటీవల మరణించిన ప్రతాప్ నాగరాజు నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ టౌన్ ప్రతినిధి ఫిబ్రవరి 07:** నిరుపేద కుటుంబానికి చేయూత అందించిన దాతలు హుజురాబాద్ పట్టణ కేంద్రంలోని శిశు మందిరం దగ్గర గల ప్రతాప్ వెంకటమ్మ- ఆదిరెడ్డి ల రెండవ కుమారుడు ప్రతాప్ నాగరాజు (40) జీవనోపాధి నిమిత్తం హైదరాబాదు వెళ్లి సుతారిగా పనిచేస్తుండగా రెండు కిడ్నీలు ఫెయిల్ కావడం వల్ల గత శుక్రవారం రోజున మరణించాడు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా అంత్యక్రియలు స్మశాన వాటికలో అంత్యక్రియలు పూర్తి చేశారు. పదకొండు రోజుల కార్యక్రమం చేయలేని పరిస్థితిలో ఉండగా ఇంటి దగ్గరలో ఉన్న ఎస్ ఆర్ ఎస్పి రిటైర్డ్ వర్క్ ఇన్స్పెక్టర్ మునుగంటి రవీందర్ రెండు వేల రూపాయల నగదు



మరియు గంగి శెట్టి జగదీశ్వర్ 25 కిలోల బియ్యం అందించారు. గతంలో వీరి కోడలు క్యాన్సర్ తో మరణించగా రవీందర్ మరియు జగదీశ్వర్ లు పదివేల రూపాయలు నగదు సహాయం చేశారు. దాతలు ముందుకు వచ్చి తోచిన సహాయం చేయాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడు బోయపల్లి కంట్లం





**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు మండల ప్రతినిధి ఫిబ్రవరి 07:** అడ్డ గూడూరు మండల కేంద్రానికి చెందిన తుప్పతి నాగమ్మ – వీరస్వామి ల కుమారుడు ప్రముఖ యూట్యూబర్ సురేష్ మానసల వివాహం నార్కట్ పల్లి మండలం అమ్మనబోల్ సమ్మక్క సారక్క ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహానికి అడ్డ గూడూరు మండలం ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడు బోయపల్లి కంట్లం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దాసరి బాలరాజు తుపతి కృష్ణమూర్తి పరిగల కనకయ్య, దాసరి బాలకృష్ణ, డీలర్ గంగ షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు మండల విలేఖరి నోముల ఉపేందర్, చుక్క యాదగిరి, తదితరులు పాల్గొన్నారు

## నామినేషన్ దాఖలు చేసిన బిజెపి గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి

విద్యావంతుల, పట్టభద్రుల హక్కుల కోసం పోరాడుతా.. సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా

పట్టభద్రులను బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు మోసం చేశాయి

నిరుద్యోగ భృతి, ఉపాధి కల్పన పేరుతో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు చేసిన నష్టాన్ని పట్టభద్రులు గుర్తుపెట్టుకోవాలి..

బిజెపి గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి....





**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు ఫిబ్రవరి 07:** కరీంనగర్, ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి , జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కి నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా నిరుద్యోగులు, పట్టభద్రులు గత బిఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ప్రభుత్వాల నిర్లక్ష్యానికి మోసపూరిత వాగ్దానాలకు బలయ్యారన్నారు. ముఖ్యంగా నిరుద్యోగ భృతి, ఉపాధి కల్పన పేరుతో రెండు పార్టీలు నిరుద్యోగ పట్టభద్రులకు తీవ్ర నష్టం చేశాయని తెలిపారు. ఎన్నికల సందర్భంగా తాత్కాలిక హామీలతో ఆకర్షించి రెండు పార్టీలు పట్టభద్రుల ను తీవ్రంగా మోసగించాయన్నారు. ఈ ఎన్నికలు విద్యావంతులైన ఓటర్ల కే కాకుండా రాష్ట్ర భవిష్యత్తు కూడా కీలకమన్నారు. ఎందుకంటే ఏడాది కింద ప్రతి నెల నిరుద్యోగ భృతి ప్రతి నెల రూ.4000 ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ నేటికీ ఏ ఒక్కరికి ఇవ్వలేదని , నిరుద్యోగులను మోసం చేసిన కాంగ్రెస్ కు ఈ ఎన్నికల్లో ఓట్లు వేస్తే నిరుద్యోగ పట్టభద్రులు ఉజ్వల భవిష్యత్తును నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. అందుకే నిరుద్యోగ పట్టభద్రులు లోగడ జరిగిన అనుభవాలను, నష్టాలను దృష్టిలో ఉంచుకొని, కాంగ్రెస్ బిఆర్ఎస్ ల మోసాలను గ్రహించి , బిజెపికి ఈ ఎన్నికల్లో ఒకసారి అవకాశం ఇవ్వాలని కోరారు. విద్యావంతుల, పట్టభద్రుల గొంతుక నై వారి సమస్యల పరిష్కారం కృషి చేస్తానని , బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థిగా మొదటి ప్రాధాన్యత ఓటుతో తనను గెలిపించి అంజిరెడ్డి ఈ సందర్భంగా కోరారు. ఇట్టి కార్యక్రమంలో కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు, జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప, మాజీ మేయర్ సునీల్ రావు, మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు, ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ నాంపల్లి శ్రీనివాస్, వైద రామానుజ%శీ%, గాజుల స్వప్న, మామిడి చైతన్య , నాగ సముద్రం ప్రవీణ్, ఉప్పరపల్లి శ్రీనివాస్, ఈసంపల్లి మహేష్ ,రాగి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఇదేనా ప్రజాపాలన?

-మొదటిపేజీ తరువాయి

నాచారం ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం అందించడం లేదంటూ పలు వార్తపత్రికలు ప్రచురించాయి. ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజన కార్మికలకు వివాదం తలెత్తడంతో పిల్లలకు అన్నం పెట్టలేదన్న వార్తలు వెలువడ్డాయి. కొన్ని నెలలుగా బిల్లులు చెల్లించకపోవడంతో విద్యార్థులకు కార్మికులు అరకొరగా భోజనం అందిస్తున్నారు. కొన్ని రోజులుగా ఆహారం నాణ్యతా లోపించడంతో వారి పస్తులు ఉంటూ తిరిగి ఇంటికి వెళ్లి భోజనం చేస్తున్నారు. మరోవైపు నిన్న(శుక్రవారం) పాఠశాల ప్రిన్సిపల్, మధ్యాహ్న భోజన కార్మికులకు మధ్య వివాదం నెలకొంది. దీంతో విద్యార్థులకు నిన్న భోజనం అందించలేదు. దీనిపై చిన్నారులు తమ తల్లిదండ్రులకు విషయం చెప్పగా ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న డీఈవో నేరుగా పాఠశాల వద్దకు వెళ్లి విచారణ చేపట్టారు. ప్రిన్సిపల్, వంట ఏజెన్సీ కార్మికలపై సీరియస్ అయ్యారు. దీనికి సంబంధించిన వార్తా పత్రికల క్లిపింగులను కేటీఆర్ తన ట్వీట్‌కు జత చేశారు.

**కేటీఆర్ ట్వీట్..**

“పేదల గూళ్లపై బుల్డోజర్లు పంపడంలో ఉన్న ప్రేమ.. బడిపిల్లలకు బుక్కెడు బువ్వపెట్టడంలో లేదా?. అమృత్ స్కీమ్‌ను అప్పనంగా బామ్మర్దికి కట్టబెట్టడంలో ఉన్న తెలివి, బుక్కెడు బువ్వకు అలమటిస్తున్న పసిపిల్లల కడుపు నింపడంలో లేదా?.

## వర్గీకరణ కు మద్దతు తెలిపిన నాయకుల
# చిత్ర పటాలకు పాలాభిషేకం చేసిన భీమారం మండల నాయకులు




**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి ఫిబ్రవరి 07** ముప్పై యేండ్ల సుదీర్ఘ పోరాటానికి విజయాన్ని సాధించిన పోరాట యోధుడు పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ మద్దతుగా నిలబడిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయ మూర్తులు కాంగ్రెస్ నాయకులు ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో పనిచేసిన షమీం అక్తర్ ఏక సభ్య కమిషన్ మరియు సబ్బండ వర్గాల మేధావులకు, కవులు, కళాకారులు నాయకులకు ముఖ్యంగా అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి అమలుకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బిల్లు ఆమోదం పొందడానికి సహకరించిన కాంగ్రెస్ బిఆర్ఎస్ బిజెపి ఎంఐఎం పార్టీల ఎమ్మెల్యేలకు భీమారం మండల మాదిగ కుల సంఘాల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు . ముఖ్యంగా మందకృష్ణ వెంట నడిచిన ఎమ్మార్పీఎస్ నాయకులకు మద్దతుగా నిలబడిన ప్రతి ఒక్కరికి భీమారం మండల మాదిగ కుల సంఘాల తరపున పాలాభిషేకం చేసి అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో భీమారం మాదిగ సంఘం మండల అధ్యక్షుడు దువాస గంగాధర్. ఉమ్మడి మేడిపల్లి మండలం అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు బంగారు దీపక్ మేడిపల్లి మాజీ ఎంపీటీసీ దాసరి శంకర్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఏనుగంటి హరీష్ ఎర్రల రాజేష్ లింగంపల్లి గణేష్ దువాస నారాయణ లక్ష్మణ్ బురాన్ తదితరులు పాల్గొన్నారు

# నకిలీ విత్తన కంపెనీల నుండి రైతులను కాపాడుకోవాలి..

అధికారులు రైతు మేలు కోరాలి.....

నకిలీ విత్తనాలతో మోసపోయిన బాధితుల పొలాలను పరిశీలించిన ...

రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి మరియు సభ్యులు



**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు ఫిబ్రవరి 07:** నకిలీ విత్తన కంపెనీల నుండి రైతులను కాపాడుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి అన్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, కమిషన్ సభ్యులు నకిలీ విత్తనాల వల్ల నష్టపోయిన పెన్ పహాడ్ మండలం పొట్ల పహాడ్ గ్రామ రైతులు పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ గరిడేపల్లి మండలం గడ్డి పల్లి లోని వెంకట సాయి సీడ్స్ వారి నుండి కొనుగోలు చేసిన సిరి 101,కావేరి సింట్లు అనే రకానికి చెందిన వరి విత్తనాలు నాటు పెట్టిన 40 రోజులకే ఈనటం మొదలు అయిందని ఇట్టి విషయం రాష్ట్ర వ్యవసాయ కమిషన్ దృష్టికి రావటంతో వరి నాటు పెట్టిన 75 రోజుల తర్వాతనే ఈనటం మొదలు అవుతుంది కానీ 40 రోజులకే ఈనటం ఏంటి అని తెలుసుకునేందుకు వ్యవసాయ కమిషన్ సభ్యులతో కలిసి క్షేత్ర స్థాయి లో పర్యటించామని తెలిపారు. భాధిత రైతులు సంబంధిత కంపెనీ వారితో మాట్లాడగా వాతావరణం వల్ల ఇలా జరిగిందని అంటున్నారని వారు మాతో తెలిపారని అన్నారు. వాతావరణంలో మార్పుల వల్ల వరికి తెగుళ్లు వస్తాయి కానీ నాటిన 40 రోజులకే ఈనదని అవి నకిలీ విత్తనాల వల్లే ఈ సమస్య వచ్చిందని,అట్టి విత్తనాలు మెరుగైన సర్టిఫైడ్ విత్తనం కాదని నకిలీ విత్తనం అని నిర్ధారణ అయిందని తెలిపారు. నకిలీ విత్తనాల వల్ల రైతులు నష్టపోయారని ఇట్టి విషయాన్నీ నివేదిక రూపంలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు ఇప్పటికైనా కంపెనీలు వ్యాపారం దృష్ట్యా ఆలోచించకుండా రైతు నష్టపోకుండా రైతు బాగు కోరి విత్తనాలు తయారు చేయాలని సూచించారు . తదుపరి జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ డీలర్ షిప్ అనుమతి, సర్టిఫికెట్ ఉన్న విత్తన కంపెనీలు మాత్రమే విత్తనాలు అమ్మే లా చూడాలని అన్నారు.జిల్లాలో ఎన్ని ఎకరాలలో వరి, ఇతర పంటలు సాగు చేశారని అధికారులను అడిగి తెలుసుకున్నారు. తదుపరి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అనుమతి ఉన్న డీలర్ లు, సర్టిఫికెట్ ఉన్న విత్తనాల శాంపిల్స్ సేకరించి పరిశీలన చేసిన తర్వాతనే రైతులకి విత్తనాలు విక్రయించే లా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న,సునీల్,రాంరెడ్డి గోపాల్ రెడ్డి, భవాని,జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, ఈ సెక్షన్ సూపరింటెండెంట్ సాయ గౌడ్, వ్యవసాయ శాఖ పరిపాలన అధికారి ఆశా కుమారి, సూపరింటెండెంట్ శ్రీనివాస్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హైటెక్స్ లో ఏర్పాటు
# చేసిన అగ్రి షో లో పాల్గొన్న మంత్రి తుమ్మల







– అన్ని జిల్లా కేంద్రాలలో సీజన్ ఆరంభము లో అగ్రి షో ల నిర్వహణకు మంత్రి ఆదేశాలు

– వ్యవసాయ, ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ విభాగాలను కలిపి రైతులకు సేవలు త్వరితగతిన అందేలా చర్యలు

**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు ఫిబ్రవరి 07**: బంబూ మిషన్ తో గిరిజన రైతులకు ప్రయోజనం చేకూరే విధంగా పనిచేయాలని అధికారులకు ఆదేశాలు. రైతాంగాన్ని, వ్యవసాయ పరిశ్రమను, మరియు నూతన సాంకేతికతను ఒకే వేదికపైకి తెచ్చే విధంగా ఏర్పాటు చేసిన కిసాన్ అగ్రి షో కార్యక్రమ నిర్వాహకులను మంత్రి తుమ్మల అభినందించారు. ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రాష్ట్ర రైతుల అభివృద్ధి కోసం అనేక రకాల సబ్సిడీలను అనేక విధానాలను, మరెన్నో అవకాశాలను అందిస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి తుమ్మల తెలియజేశారు. ముఖ్యంగా వ్యవసాయ యాంత్రీకరణ, సన్న ధాన్యానికి బోనస్, రుణమాఫీ, రైతు భరోసా, నిరంతర శిక్షణ కార్యక్రమాలు వంటివి నిర్వహిస్తు, దాదాపు 40,000 కోట్ల నిధులను రైతులకు నేరుగా చెల్లించామని వెల్లడించారు. వ్యవసాయ ఉత్పాదకతను పెంచేందుకు, ఆదాయాన్ని పెంపొందించేందుకు వ్యవసాయ రంగంలో నూతన సాంకేతికతలు మరియు వినూత్న ఆవిష్కరణలు ఎంతో అవసరమని మంత్రి అభిప్రాయపడ్డారు. అదే విధంగా తమ ప్రభుత్వం కూడా వ్యవసాయరంగంలో నూతన సాంకేతికతను పరిచయం చేయాలనే ఆలోచనతో పనిచేస్తుందని, దానికి అనుగుణంగానే సబ్సిడీలపై నూతన యంత్రాలను అందిస్తున్నామని తెలియజేశారు. అలాగే వ్యవసాయ రంగంలో డ్రోన్ల, రోబోల ఉపయోగాలను పెంచడానికి కృషి చేస్తున్నామని, అందుకోసం ఇలాంటి కిసాన్ అగ్రి షో కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. రైతులందరూ ఈ కార్యక్రమం ద్వారా కొత్త విషయాలు తెలుసుకొని, వాటిని ఆచరించి అద్భుత ఫలితాలు సాధించాలని అన్నారు. కిసాన్ అగ్రి షోలు కేవలం హైదరాబాద్ కే పరిమితం చేయకుండా, ఉమ్మడి జిల్లా కేంద్రాలలో కూడా నిర్వహించే విధంగా చూడాలన్నారు. అలా చేయడం ద్వారా చాలా మంది రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందని, అందుకు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో 3 రోజుల పాటు నిర్వహించిన అగ్రి ఎగ్జిబిషన్ ప్రత్యక్ష ఉదాహరణ అని తెలిపారు. జిల్లా కేంద్రాల్లో నిర్వహించేవాటికి రాష్ట్ర ప్రభుత్వము తరపున సంపూర్ణ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని మంత్రి తెలియజేశారు. వ్యవసాయ, ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ విభాగాలను కలిపి రైతులకు సేవలు త్వరితగతిన అందేలా చర్యలను తీసుకోవాలని, బంబూ మిషన్ తో గిరిజన రైతులకు ప్రయోజనం చేకూరే విధంగా పనిచేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ సెక్రటరీ శ్రీ రఘునందన్ రావు వ్యవసాయశాఖ డైరెక్టర్ శ్రీ గోపి మరియు కిసాన్ అగ్రి షో నిర్వాహకులు, అధికారులు, వివిధ జిల్లాల నుండి వచ్చిన అధికారులు పాల్గొన్నారు.

## 100 మంది అమ్మాయిలు.. రూ.333 కోట్లు..
## బత్తుల టార్గెట్ తెలిస్తే దిమ్మ తిరగాల్సిందే

జీవితంలో ఎవరైనా ఏం లక్ష్యంగా పెట్టుకొంటారు. మంచి ఉద్యోగం లేదా విదేశాలకు వెళ్లి బాగా డబ్బు సాధించాలని లక్ష్యంగా నిర్దేశించుకొంటారు. కానీ ఇటీవల ప్రిజం పబ్ లో పోలీసులపై కాల్పులకు తెగబడి అడ్డంగా దొరికిపోయిన బత్తుల ప్రభాకర్ లక్ష్యాన్ని చూస్తే మైండ్ బ్లాంక్ కాదు.. అన్ని రంగులు ఈస్ట్ మన్ కలర్?లో కనిపిస్తాయి. పోలీసుల అదుపులో ఉన్న ఈ జగత్ కిలాడీ లీలలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. బత్తుల ప్రభాకర్.. 100 మంది అమ్మాయిలను అనుభవించడం.. జీవిత కాలంలో రూ.333 కోట్లు సంపాదించడం.. ఇంజనీరింగ్ కాలేజీల్లో చోరీలు చేయడంతోపాటు విశాఖపట్నం జైలులోని ఖైదీలను కాల్చి చంపడం.. ఇలా అతగాడి లక్ష్యాలను చూసి పోలీసులు సైతం ఖంగు తిన్నారు. అయితే అతడిపై ఉన్న పాత నేరాల చిట్టాను పోలీసులు బయటకు దీశారు. దీంతో బత్తుల ప్రభాకర్?పై దాదాపు 80 కేసులు నమోదైనట్లు గుర్తించారు. అంతేకాదు అతగాడు.. రాహుల్ రెడ్డి అలియాస్ సర్వేష్ రెడ్డి అలియాస్ హర్షా రెడ్డి అలియాస్ బిట్టు తదితర మారుపేర్లతో చలామణి అయినట్లు పోలీసులు గుర్తించారు. ఇలా పలు పేర్లతో చలామణి అవుతూ.. రెండు తుపాకీలను తన వెంట ఉంచుకొంటూ.. నెలకు సింపిల్ గా ఓ చోరీ చేయడం అలవాటుగా బత్తుల ప్రభాకర్ మార్చుకొన్నాడు. హైదరాబాద్ లో నెలకు రూ. లక్ష అద్దె చెల్లిస్తున్నాడు. అంటే అతగాడు నివసిస్తున్న ఇల్లు ఏ రేంజ్ లో ఉంటుందో ఊహించుకోవచ్చు. ట్రిబుల్ బెడ్ రూం ఫ్లాట్ ని జిమ్ గా మార్చేసి నిత్యం ఫిట్ గా ఉండేలా ప్రయత్నిస్తున్నట్లు పోలీసులు విచారణలో తెలింది. అంతేకాదు.. నెలకు రూ.10 వేలు ఇచ్చి.. వంట అమ్మాయిని సైతం పెట్టుకొన్నాడు. ఇంజనీరింగ్ కాలేజీలే లక్ష్యంగా చేసుకొని చోరీ చేస్తున్న అతడి వేస్తున్న స్కెచ్ లకు పోలీసులే నిశ్చేష్టులయ్యారంటే అతగాడి పని తనం ఏ రేంజ్ లో ఉందో స్పష్టమవుతోంది. 2013 నుంచి చోరీలు చేయడం ప్రారంభించిన బత్తుల ప్రభాకర్ స్వస్థలం చిత్తూరు జిల్లా. అతడు చోరీలు చేయడం ప్రారంభించిన తర్వాత... దాదాపు ఏడుసార్లు జైలుకు వెళ్లి వచ్చాడు. అయితే జైల్లో ఉన్న సమయంలో తనను వేధించిన ఖైదీలను హత్య చేయాలని ప్లాన్ సైతం వేశాడు. అందుకోసం బిహార్ నుంచి మూడు గన్ లతోపాటు 300 బుల్లెట్లను సైతం కొనుగోలు చేసి తెప్పించుకొన్నాడు. ఇక అతగాడి శరీరంపై 3 అంకె, శిలువ గుర్తుతోపాటు 100 అని పచ్చ బొట్టు సైతం పొడిపించుకొన్నాడు. అందుకు 3 అంటే 333 కోట్లు సంపాదించడమని